# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 124 పేజీలు - 6 శనివారం 29 మార్చి 2025


## ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఏఐ సిటీ: మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి28:** 200 ఎకరాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఏఐ సిటీని నిర్మిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఉగాది తర్వాత మహేశ్వరంలో ఏఐ సిటీ నిర్మాణానికి భూమిపూజ చేసేందుకు ఏర్పాట్లుచేస్తున్నట్టు తెలిపారు. హైటెక్ సిటీలోని ఐటీసీ కోహినూర్‌లో శుక్రవారం క్లియర్ టెల్లిజెన్స్ ఇండియా డెలివరీ అండ్ ఆపరేషన్స్ సెంటర్‌ను మంత్రి ప్రారంభించి మాట్లాడారు. భావితరాల అవసరాలకు అనుగుణంగా ఫ్యూచర్ సిటీని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు చెప్పారు. ఇప్పటికే సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రాలను ప్రారంభించామని, త్వరలోనే క్వాంటం కంప్యూటింగ్‌లోనూ ఏర్పాటుచేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు.



## మయన్మార్‌ను వణికించిన భూకంపాలు

- థాయిలాండ్,చైనాలోనూ ప్రకంపనలు
- తీవ్రత కారణంగా పలు భవనాలు నేలమట్టం

**తొలి అక్షరం/బ్యాంకాక్,మార్చి 28:** మయన్మార్‌ను వరుస భూకంపాలు వణికించాయి. శుక్రవారం ఉదయం రిక్టరు స్కేలుపై 7.7, 6.4 తీవ్రతతో బలమైన ప్రకంపనలు నమోదయ్యాయి. సెంట్రల్ మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. ఈ భూకంపం ధాటికి పలు భవనాలు ఊగిపోయాయి. పలుచోట్లు-ఎత్తయిన అంతస్తులు నేలకూలినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఈ భూ ప్రకంపనలతో మయన్మార్‌లోని మండలేలో గల ఐకానిక్ అవా వంతెన కుప్పకూలిపోయింది.ఇరావడీ నదిలోకి వంతెన కూలిపోయిన దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. మరోవైపు ఈ భూకంపం కారణంగా థాయ్‌లాండ్‌లో కూడా భూమి కంపించింది. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ లో 7.3 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదైనట్లు యూఎస్

వివరాలు 2లో

అర్హు లందరికీ కార్డులు..

## సన్నబియ్యం

- మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి





**తొలి అక్షరం/నల్లగొండ,మార్చి 28:** అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు, సన్నబియ్యం ఇస్తామన్న వాగ్దానానికి కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆ దిశగా అడుగులు వేశామని అన్నారు. ఇందిరమ్మ పాలనలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నా మని అన్నారు. ఈ క్రమంలో ఉగాది రోజున పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పు రానుందని మంత్రి ఉత్తమ్ అన్నారు. హుజూర్‌నగర్‌లో సన్నబియ్యం పథకాన్ని మంత్రి ఉత్తమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 85 శాతం జనాభాకు సన్నబియ్యం అందనుంది. రేషన్ బియ్యాన్ని చాలామంది ఉపయోగించుకోవడం లేదు. దొడ్డు బియ్యం తినకుండా కొందరు బ్లాక్‌లో అమ్ముతు న్నారు. అందుకే సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించామని అన్నారు. బియ్యంతో పాటు త్వరలోనే పప్పు, ఉప్పు లాంటి ఇతర సరకులు ఇస్తామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా ఏర్పాటు చేశాం అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఎంతమందికి కావాలన్నా అర్హతను బట్టి ఇస్తున్నాం. కార్డు లేకున్నా లబ్ధిదారుల జాబితాలో పేరు ఉంటే బియ్యం ఇస్తాం. రేషన్ బియ్యంపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏటా రూ.10,665 కోట్లు- ఖర్చు చేస్తున్నాయని ఉత్తమ్ తెలిపారు. ఇప్పటికే కార్డుకు అర్హుల జాబితా సిద్ధం అయ్యిందన్నారు. సిఎం రేవంత్ చేతుల మీదుగా పథకం ప్రారంభం అవుతుందని అన్నారు.

## సెంట్రల్ వర్సిటీ భూముల అమ్మకం అవివేకం

- ఇది ప్రకృతి విధ్వంసకర చర్య మాత్రమే...
- ట్విట్టర్ వేదికగా కెటిఆర్ విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి28:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకపూరిత నిర్ణయం వల్ల హైదరాబాద్ నగరం ఒక పెద్ద హరిత ప్రాంతాన్ని కోల్పోనుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రాష్ట్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శిస్తూ ట్విట్టర్ వేదికగా కీలక వ్యాఖ్య చేశారు. కంచే-గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని అమ్మాలని ప్రభుత్వం నిర్ణయించడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. అంతేకాదు, అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఒక ప్రకటనపై కూడా ఆయన స్పందించారు. నిన్న అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి, ఆ భూమిలో ఎటువంటి జంతువులు లేవని తప్పుగా పేర్కొన్నారు. అయితే, విద్యార్థులు, అధ్యాపకుల సమాచారాన్ని ప్రకారం, హైదరాబాద్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 700కు పైగా

వివరాలు 2లో



## భూకంపాలనూ ప్రధాని మోడీ ఆరా

- మయన్మార్, థాయిలాండ్ దేశాలకు బాసట

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి 28:** భారీ భూప్రకంపనలతో బ్యాంకాక్, మయన్మార్ వణికిపోయాయి. రిక్టర్ స్కేల్‌పై 7.7 తీవ్రతతో ప్రకంపనలు రావడంతో ప్రజలు బెంబేలెత్తిపోయారు. భయంతో జనాలు బయటకు పరుగులు తీశారు. పెద్ద పెద్ద బిల్డింగ్‌లు కూలిపోయాయి. ఈ ఘటనలో భారీగానే ప్రాణనష్టం జరిగి ఉండొచ్చుని

వివరాలు 2లో

## సంగారెడ్డి జిల్లాలో విషాద ఘటనలు

- అనుమానాస్పద స్థితిలో ముగ్గురు చిన్నారుల మృతి
- మరో ఘటనలో బావిలో పడి ఇద్దరు కార్మికుల దుర్మరణం



**తొలి అక్షరం/సంగారెడ్డి,మార్చి28:** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో విషాదం చోటుచేసుకుంది. ఒకే ఇంట్లో ముగ్గురు చిన్నారులు అనుమానాస్పద రీతిలో మృతిచెందారు. అలాగే ఇద్దరు వలసకార్మికులు అనుమానాస్పద స్థితిలో బావిలో పడి చనిపోయారు. ఈ సంఘటన కోహీర్ మండలం పైడిగుమ్మల్ లో విషాదం

వివరాలు 2లో



## భావ స్వేచ్ఛను గౌరవించాలి

- అది ప్రాథమిక హక్కు కిందకే వస్తుంది
- సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి28:** కవిత్వం, నాటకం, స్టేజీ ప్రదర్శనలు, వ్యంగ్యం మరియు కళల ద్వారా భావాన్ని స్వేచ్ఛగా వ్యక్తీకరించే ప్రాథమిక హక్కుని గౌరవించాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 'ఏ ఖూన్ కే ప్యాసె బాత్ సునో ' అనే కవితను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసినందుకు కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ ప్రతాప్‌గర్హిపై గుజరాత్ పోలీసులు నమోదు చేసిన కేసును శుక్రవారం కొట్టివేసింది.

వివరాలు 2లో


## పాలమూరు-రంగారెడ్డికి జాతీయ ప్రతిపాదన

- తిరస్కరిస్తూ తిప్పి పంపిన కేంద్రం



2లో

## ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో మరో మృతదేహం గుర్తింపు



**తొలి అక్షరం/నాగర్ కర్నూల్,మార్చి28:** ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు టన్నెల్ బోరింగ్ మిషన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు సొరంగంలో కూలిన మట్టిలో చిక్కుకుపోయి నేటికీ ఐదు వారాలు గడిచిపోయింది. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి, ఆర్మీ, కేరళ పోలీస్, క్యాడవార్ డాగ్స్ వంటి రెస్క్యూ టీంలు దాదాపు

వివరాలు 2లో



2లో

## ఆకాశాన్ని తాకేలా ఎగిసినపడిన నీరు

## బెట్టింగ్ యాప్స్‌కు నిర్మూలనకు.. సజ్జనార్‌కు కీలక బాధ్యతలు



**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి28:** బెట్టింగ్ భూతాన్ని తరిమికొట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తులు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన కొందరు సెలబ్రిటీలను పోలీసులు విచారించారు. అయితే ఇలా చేయడం ద్వారా బెట్టింగ్ యాప్‌లను పూర్తిగా నిర్మూలించ లేమని సిఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇందుకోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం(సిట్)ను ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారు. ఈ క్రమంలో ఆర్టిసి ఎండి సజ్జనార్‌కు కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే టాక్ వినిపిస్తోంది. సిట్ గురించి అసెంబ్లీలో ప్రకటన చేసే ముందు సిఎం ఓ సమావేశం నిర్వహించారు.

వివరాలు 2లో

## భూకంపాలనూ ప్రధాని మోడీ ఆరా

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక థాయిలాండ్ ప్రధాని అత్యవసర పరిస్థితిని విధించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు రెస్క్యూ సిబ్బంది రంగంలోకి దిగి సహా చర్యలు చేపట్టారు. ఇదిలా ఉంటే శుక్రవారం చోటుచేసుకున్న భూప్రకంపనలపై మోడీ ఆరా తీశారు. మయన్మార్, థాయిలాండ్ భూకంపాలపై ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మయన్మార్, థాయిలాండ్ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాలని ప్రధాని మోడీ విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరారు. సాధ్యమైన అన్ని సహాయాలను అందించడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు- తెలిపారు. ఇదిలా ఉంటే భారత్ లోనూ భూప్రకంపనలు చోటు-చేసుకు న్నాయి. రిక్టర్ స్కేల్‌పై 6.8గా నమోదైనట్లు-గా తెలుస్తోంది. దేశ రాజధాని ఢిల్లీ సహా కోల్‌కతా, రాంచీ, త్రిపుర, అస్సాం, పాట్నాలో భూప్రక ంపనలు సంభవించాయి. దీంతో భయంతో విద్యార్థులు, అధ్యాప కులు క్లాస్ రూమ్‌లోంచి బయటకు వచ్చేశారు. అలాగే అధికారులు కూడా కార్యాలయాల్లోంచి ఇళ్లకు వెళ్లిపోయారు.సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## సెంట్రల్ వర్సిటీ భూముల అమ్మకం అవివేకం

(మొదటి పేజీ తరువాయి)

పుష్ప వృక్ష జాతులు, 10 రకాల సస్తన ప్రాణులు, 15 రకాల సరీసృపాలు , 200కి పైగా పక్షి జాతులు నివసిస్తున్నాయి. అంతేకాదు, అక్కడి శిలా నిర్మాణాలు ఏకంగా బిలియన్ స.రాల చరిత్ర కలిగి ఉన్నాయని వివరించారు. ఈ నిర్ణయాన్ని కెటిఆర్ తీవ్రంగా తప్పుబడుతూ, ఇది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఓ విపరీతమైన నిర్ణయం. ఒక వైపు ప్రకృతి రక్షణ అంటూ మాట్లాడుతూ, మరోవైపు ప్రకృతి నాశనానికి పాల్పడటం ఆశ్చర్యకరం. ఈ భూమిని వాణిజ్య కేంద్రంగా మార్చేందుకు, భారీ భవనాలు, షాపింగ్ మాల్స్ నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇది నగర భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చే చర్య అని మండిపడ్డారు. ఈ నేపథ్యంలోఈ అవివేకపు విధానాన్ని వెంటనే విరమించుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను!అంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## బెట్టింగ్ యాప్స్‌కు నిర్మూలనకు.. సజ్జనార్‌కు కీలక బాధ్యతలు

(మొదటి పేజీ తరువాయి)

శాసనసభలోని ఆయన కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిజిపి జితేందర్, డిజి శివధర్ రెడ్డి, హైదరాబాద్ కమీషనర్ సివి ఆనంద్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ శిఖా గోయల్‌తో పాటు సజ్జనార్ కూడా పాల్గొన్నారు. దీంతో ఈ సిట్ ఏర్పాటులో సజ్జనార్‌కి కూడా కీలక బాధ్యతలు అప్పగిస్తారనే వార్తలు చెక్కర్లు కొడుతున్నాయి.

## విష్ణుప్రియకు కోర్టులో చుక్కెదురు

**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి28:** బెట్టింగ్ యాప్‌ల కేసులో నటి విష్ణుప్రియకు తెలంగాణ హైకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. మియాపూర్ పోలీసులు తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కొట్టేయాలంటూ ఆమె హైకోర్టులో ఇటీవల పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను శుక్రవారం తెలంగాణ హైకోర్టు విచారించింది. ఎఫ్ఐఆర్ కొట్టేసేందుకు.. అలాగే ఈ దర్యాప్తుపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. అంతేకాకుండా..ఈ కేసులో పోలీసులకు సహకరించాలని విష్ణు ప్రియను హైకోర్టు ఆదేశించింది. అలాగే చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని పోలీసులకు హైకోర్టు స్పష్టం చేసింది. బెట్టింగ్ యాప్‌లపై ప్రచారం చేసిన పలువురు నటులు, ఇన్‌ఫ్లూయన్సర్లపై మియాపూర్‌తోపాటు పంజాగుట్ట పోలీసులు పలు కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచారిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా పలువురు హైకోర్టును ఆశ్రయిస్తున్నారు. బెయిల్ పొందేందుకు పిటిషన్లు దాఖలు చేస్తున్నారు.

## ఆకాశాన్ని తాకేలా ఎగిసినపడిన నీరు

### - దేవాదుల పైపులైన్ లీకేజీ

**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి28:** జిల్లా ధర్మసాగరం మండలం సాయిపేటలో దేవాదుల పైప్‌లైన్ లీకైంది. దీంతో ఆకాశాన్ని తాకేలా నీరు పైకి ఎగసిపడ్డాయి. అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో నీరు వృధాగా పోతున్నది. ధర్మసాగర్ పంపు హౌస్ నుంచి గండిరామారం రిజర్వాయర్‌లోకి గోదావరి జలాలు పైప్‌లైన్ గుండా వెళ్తున్నాయి. అయితే విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పవర్ ఫెయిల్యూర్ కారణంగా మోటార్ ట్రిప్ అయింది. దీంతో పైప్‌లైన్ పగలిపోవడంతో ఫౌంటేన్‌ను తలపించేలా భారీగా నీరు పైకి ఎగసింది. అయితే అధికారుల నిర్లక్ష్యం కారణంగా నీరు వృధాగా పోతున్నదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



# మయన్మార్‌ను వణికించిన భూకంపాలు

(మొదటి పేజీ తరువాయి)

జియోలాజికల్ సర్వే తెలిపింది. అంతేకాకుండా చైనాలోనూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. చైనాలోని నైరుతి యునాన్ ప్రావిన్స్‌లో భూమి కంపించినట్లు బీజింగ్ భూకంపం సంస్థ తెలిపింది. ఈ ప్రకంపనలు రిక్టరు స్కేలుపై 7.9 తీవ్రతతో నమోదైనట్లు వెల్లడించింది. భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంపం తీవ్రత భారీ స్థాయిలోనే ఉండటంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే అవకాశం ఉంది. అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. మయన్మార్‌లో 12 నిమిషాల వ్యవధిలో రెండుసార్లు భారీ భూంకంపాలు సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.7గా నమోదైంది. ఈ భూకంపం కారణంగా పొరుగున ఉన్న థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో రెండుసార్లు తీవ్ర ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రకంపనల కారణంగా పలు భవనాలు ధ్వంసమైనట్లు తెలుస్తోంది. ప్రజలు భయాందోళనకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. బ్యాంకాక్‌లో ప్రకంపనల తీవ్రత 6.4, 7.3గా నమోదైంది. సెంట్రల్ మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు- యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. పలు భవనాల్లో అలారమ్ మోగడంతో ప్రజలు బయటకు పరుగులు తీశారు. ప్రకంపనల ధాటికి అనేక భవనాలు ఊగిపోయాయి. అనేక భవంతులు నేలమట్టమయ్యాయి. ఓ భారీ భవంతి పైఅంతస్తులో ఉన్న స్విమ్మింగ్ పూల్‌లోని నీరు కిందకు పడిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనం పేకమేడలా కూలిన దృశ్యాలు బయటికొచ్చాయి. ప్రమాదం సమయంలో ఆ భవనంలో ఎవరైనా కార్మికులు ఉన్నారా? శిథిలాల కింద చిక్కుకుపోయారా? అన్న వివరాలు ఇంకా తెలియరాలేదు. అయితే, 43 మంది కార్మికులు చిక్కుకున్నట్లు పలు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. తాజా పరిస్థితుల నేపథ్యంలో థాయ్‌లాండ్‌లో ప్రధాని షినవత్ర అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. మరోవైపు, మయన్మార్‌లోనూ అనేక భవనాలు ధ్వంసమైనట్లు- తెలిసింది. పలు రహదారులపై చీలికలు ఏర్పడ్డాయి. అయితే.. భూకంపం కారణంగా ఆస్తి, ప్రాణనష్టం వివరాలు ఇంకా తెలియరాలేదు.

# సంగారెడ్డి జిల్లాలో విషాద ఘటనలు

(మొదటి పేజీ తరువాయి)

చోటు చేసుకుంది. ఇకపోతే పిల్లల మృతి ఘటనలో వారి తల్లి రజిత తీవ్రమైన కడుపునొప్పితో స్పత్రిలో చికిత్స పొందుతోంది. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉంది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. అనుమానాస్పదంగా ముగ్గురు చిన్నారులు మృతి చెందడంతో స్థానికులు కంటతడిపెట్టారు. స్థానిక పోలీసుల కథనం ప్రకారం.. అమీన్‌పూర్‌లోని రాఘవేంద్ర కాలనీలో చెన్నయ్య, ఆయన భార్య రజిత తమ ముగ్గురు పిల్లలు సాయికృష్ణ (12), మధుప్రియ (10), గౌతమ్ (8)తో కలిసి నివాసముంటున్నారు. చెన్నయ్య వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి 9 గంటల సమయంలో భార్యాభర్తలతో పాటు ముగ్గురు పిల్లలు ఇంట్లోనే భోజనం చేశారు. చెన్నయ్య అన్నం, పప్పు తిన్నాడు. భార్య, ముగ్గురు పిల్లలు పెరుగన్నం తిన్నారు. భోజనం తర్వాత చెన్నయ్య ట్యాంకర్ నడిపేందుకు చందానగర్ వెళ్లాడు. రాత్రి 11 గంటల ప్రాంతంలో తిరిగి ఇంటికి వచ్చాడు. రజిత తలుపులు తెరవగా.. పిల్లలు నిద్రపోతున్నారు. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో రజితకు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో స్థానికుల సహాయంతో చెన్నయ్య ఆమెను ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించాడు. ఆ తర్వాత పిల్లలను పరిశీలించగా.. అప్పటికే ముగ్గురూ మృతిచెందినట్లు గుర్తించారు. దీంతో ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చెన్నయ్యది రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మెడకపల్లి. ఉపాధి కోసం గత కొంతకాలంగా ఆయన అమీన్‌పూర్‌లో ఉంటున్నాడు. చిన్నారుల మృతిపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పొట్టకూటి కోసం వచ్చిన ఇద్దరు వలస కార్మికులు బావిలో పడిపోయి చనిపోయారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు మృతి చెందిన ఇద్దరు యూపీ, ఒడిశాకు చెందిన బైద్యనాథ్ భట్ (25), హరిసింగ్ మజ్ హీ(30)గా గుర్తించారు. పైడిగుమ్మల్ లో వెంచర్ పనులకు వచ్చి ఇద్దరు కార్మికులు మార్చి 10న అదృశ్యమైనట్లు చెప్పారు. మార్చి 13న కోహీర్ పోలీస్ స్టేషన్‌లో అదృశ్యంపై ఫిర్యాదు వచ్చినట్టు చెప్పారు. పైడిగుమ్మల్ గ్రామానికి వచ్చి తిరిగి పని ప్రదేశానికి వెళ్తూ దారితప్పి బావిలో పడిపోయినట్లు పోలీసుల అనుమానిస్తున్నారు. మార్చి 27న రాత్రి వ్యవసాయ బావిలో మృతదేహాలను గుర్తించారు పోలీసులు. మృతదేహాలను బావిలో నుంచి వెలికితీసి పోస్టుమార్టం కోసం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు కోహీర్ పోలీసులు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో మరో మృతదేహం గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

600 మంది.. మూడు స్విఫ్ట్‌ల్లో నిరంతరాయంగా సహాయక చర్యలు చేపడుతున్నా ఫలితం లేకుండా పోతుంది. సొరంగంలో కార్మికులపై కూలిన మట్టిని తొలగించేందుకు రెస్క్యూ టీంలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఉబికి వస్తున్న ఊట నీటితో సొరంగమంతా బురదమయంగా మారడంతో పనులు ముందుకు సాగడం లేదని తెలుస్తుంది. కార్మికుల మృతదేహాలను గుర్తించేందుకు అడ్డుగా ఉన్న బోరింగ్ మిషన్‌ను కటింగ్ చేస్తూ ఎప్పటికప్పుడు లోకో ట్రైన్ ద్వారా శకలాలను బయటకు పంపిస్తున్నారు. ఇటీవల లభ్యమైన మనోజ్ కుమార్ మృతదేహానికి సమీపంలో మరో డెడ్ బాడీ ఉన్నట్లు గుర్తించిన రెస్క్యూ బృందాలు బయటకు తీసేందుకు శ్రమిస్తున్నాయి. కార్మికులకుపై పడిన బురద మట్టి, సున్నం మట్టి బిగుసుకుపోవడంతో మట్టిని తొలగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. కేడవార్ డాగ్స్‌ను తెప్పించి మరోసారి సొరంగంలో పరిశీలించినా దుర్వాసన వల్ల మృతదేహాలను గుర్తించకపోయినట్టు తెలుస్తుంది. శుక్రవారం ఏడున్నర గంటల ప్రాంతంలో రెస్క్యూ బృందాలు మరో మారు టన్నెల్లోకి సహాయక చర్యలు చేపట్టేందుకు బయలుదేరాయి. రెస్క్యూ బృందా లు మధ్యాహ్నం తర్వాత బయటకు వచ్చే అవకాశం ఉండడంతో మనోజ్ కుమార్ మృతదేహానికి సమీపంలో ఉన్న మరో వ్యక్తి డెడ్ బాడీ వివరాలు తెలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సహాయక చర్యల పర్యవేక్షణ కోసం ప్రభుత్వం శివశంకర్ అనే ఓ ప్రత్యేక అధికారిని నియమించింది. గత మూడు రోజులుగా ఆయన సమక్షంలోనే రెస్క్యూ బృందాలు సొరంగంలో సహాయక చర్యలు చేపడుతున్నాయి.

## ఎసిబికి చిక్కిన ఆదిలాబాద్ మెడికల్ ఆఫీసర్

**తొలి అక్షరం/ఆదిలాబాద్,మార్చి28:** ఓ మెడికల్ షాపు నిర్వాహకుడి నుంచి రూ.30వేలు లంచం తీసుకుంటూ ఆదిలాబాద్ జిల్లా ఎక్స్టె-న్షన్ మెడికల్ అధికారి రవిశంకర్ ఏసీబీకి పట్టు-బడ్డారు. మాస్ మీడియా అధికారిగా అదనపు బాధ్యతలు కూడా నిర్వహిస్తున్న ఆయన గుడిహత్నూరు మండలం మన్నూరు గ్రామంలో మూడు రోజుల క్రితం ఓ మైనర్ బాలిక అబార్షన్ విషయంలో తన మెడికల్ షాపు నుంచే మందులు సరఫరా అయ్యాయని అనుమానాలు వ్యక్తం చేస్తూ స్థానికంగా ఉన్న ఓ మెడికల్ షాపును తనిఖీ చేశారు. ఈ కేసులో తన పేరు లేకుండా ఉండాలంటే రూ. 30 వేలు ఇవ్వాలని షాపు నిర్వాహకుడిని డిమాండ్ చేశాడు. అధికారి అడిగిన ప్రకారం లంచం ఇచ్చేందుకు ఒప్పుకున్న షాపు నిర్వాహకుడు శుక్రవారం డీఎంహెచ్ కార్యాలయంలో ఆ మొత్తం ఇచ్చేందుకు వెళ్లాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా రవిశంకర్ ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలోని మాస్ మీడియా అధికారి చాంబర్లో ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు.

## చరిత్రలో నిలిచిపోయే బిఆర్ఎస్ రజతోత్సవ సభ

### ● బిఆర్ఎస్ నేతలు వినోద్ తదితరుల వెల్లడి

**తొలి అక్షరం/హన్మకొండ,మార్చి28:** హనుమకొండలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుందని మాజీ ఎంపి వినోద్ కుమా÷- అన్నారు. సభ ఏర్పాట్లపై బీఆర్ఎస్ నేతలు మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఎల్కతుర్తిలో జరగబోయే రజతోత్సవ సభ కొత్త తరానికి కొత్త ఆలోచనలు కలిగించే వేదికగా మారుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలిపిన ఘనత బీఆర్ఎస్‌దే అని పేర్కొన్నారు. గతంలో తెలుగుదేశం, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీఆర్ఎస్‌పై విమర్శలు చేశాయని, అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు అన్నింటికన్నా ప్రత్యేకమని అన్నారు. మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, 25 వసంతాల పండుగకు లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నారని, ఈ సభ తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపుగా మారనుందని చెప్పారు. కేసీఆర్ స్పెషల్ ఆదేశాల మేరకు సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు- పూర్తి చేశామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ 25 వసంతాల పండుగను వరంగల్‌లో జరపడం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని రకాల వసతులు అందించాలని కేసీఆర్ ఆదేశించారని తెలిపారు. ఈ సభ కోసం విశాల స్థలాన్ని కేటాయించామని, సభ నిర్వహణ కోసం రైతులు అనుమతి ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సభతో రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులు చోటు-చేసుకుంటాయని నేతలు అభిప్రాయపడ్డారు.

# భావస్వేచ్ఛను గౌరవించాలి

(మొదటి పేజీ తరువాయి)

వాక్‌స్వేచ్ఛ మరియు భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడటానికి కోర్టులు ముందంజలో ఉండాలని పేర్కొంది.ఉదారవాద, రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కులైన వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛ, ప్రతి విమర్శ లేదా అసమ్మతిని తమ అధికారం మరియు స్థానానికి ముప్పుగా భావించే అభద్రతా భావంతో బలహీనం చేయకూడదని జస్టిస్ ఎస్.ఓకా, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. వాక్ స్వాతంత్ర్యంపై సహేతుకమైన ఆంక్షలు సహేతుకంగానే ఉండాలని జస్టిస్ భుయాన్ వివరించారు. ఆంక్షలు హానికరం లేదా అణచివేతగా ఉండకూడదని, స్వేచ్ఛగా మాట్లాడే ప్రాథమిక హక్కుని ఆంక్షలు కప్పివేయలేవని జస్టిస్ భుయాన్ సూటిగా పేర్కొన్నారు. ఒక వ్యక్తి వాక్, భావ ప్రకటనా హక్కుని కాపాడటం , గౌరవించడం పోలీసుల, ప్రభుత్వాల భాధ్యత అని ధర్మాసనం ఉద్ఘాటించింది. కవిత్వం, నాటకం, సినిమాలు, రంగస్థల ప్రదర్శనలు, వ్యంగ్యం, కళలు సహా సాహిత్యం జీవితాన్ని మరింత అర్థవంతం చేస్తుందని, వ్యక్తులు తమ అభిప్రాయాలను, ఆలోచనలను వ్యక్తీకరించే హక్కులను గౌరవించాలని జస్టిస్ ఓకా పునరుద్ఘాటించారు. ఆరోగ్యకరమైన ,నాగరిక సమాజంలో వాక్ స్వాతంత్ర్యం అంతర్భాగమని, మెజారిటీ- వ్యక్తులు అభిమానిస్తున్నారనే కారణంతో ఒక వ్యక్తి అభిప్రాయాలను అణచివేయలేమని కోర్టు వ్యాఖ్యానించింది. పోలీసులు కూడా భిన్నాభిప్రాయాలను కాపాడాలని, అవి కూడా ప్రజాస్వామ్య విధుల్లో ఒక భాగమని కోర్టు పేర్కొంది. ఆలోచనా స్వేచ్ఛ లేకుండా భావప్రకటన లేకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 హామీ ఇచ్చిన గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం అసాధ్యం అని జస్టిస్ ఓకా పేర్కొన్నారు. పోలీసులు మరియు ప్రభుత్వం వాక్ స్వాతంత్యాన్ని కాపాడటంలో విఫలమైతే కోర్టులు తప్పకుండా జోక్యం చేసుకోవాలని, పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాయకుండా చూసుకోవడం కోర్టుల విధి అని పేర్కొన్నారు.కులం మతం ఆధారంగా వివిధ వర్గాల ప్రజల మధ్య శతృత్వాన్ని పెంచుతున్నారని ఆరోపిస్తూ గుజరాత్ పోలీసులు ప్రతాప్‌గర్హిపై కేసు నమోదు చేశారు. మార్చి 3 విచారణ సమయంలో ఈ కవిత అహింసను సూచిస్తుందని మహాత్మాగాంధీ స్వయంగా అనుసరించిన మార్గమని మార్చి 3న జరిగిన విచారణలో జస్టిస్ ఓకా పేర్కొన్న సంగతి తెలిసిందే.

# పాలమూరు-రంగారెడ్డికి జాతీయ ప్రతిపాదన

### ● తిరస్కరిస్తూ తిప్పి పంపిన కేంద్రం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి 28:** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం వెనక్కు పంపింది. కృష్ణా నదీ జలాల వినియోగంపై రెండు రాష్ట్రాల మధ్య ప్రస్తుత వివాదం సుప్రీంకోర్టులో ఉందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కృష్ణా ట్రిబ్యునల్2 ఇందుకు సంబంధించిన విచారణ చేపడుతోందని కేంద్ర జలశక్తి శాఖ అధికారులు ప్రస్తావించారు. కోర్టు వివాదం నేపథ్యంలో.. ఈ ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకోవడం సాధ్యం కాదని కేంద్ర జలశక్తి శాఖ తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్రానికి తిరిగి పంపినట్లు లోక్‌సభలో కేంద్రం తెలిపింది. 2022 సెప్టెంబర్‌లో ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి ప్రతిపాదనలు పంపిందని కేంద్ర ప్రభుత్వం గుర్తుచేసింది. 2024 డిసెంబర్‌లో ఈ ప్రతిపాదనలు తిప్పి పంపామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. లోక్‌సభలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు విషయంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్న అడిగారు. ఈ ప్రశ్నకు జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

# జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదుకు నో

### ● పిటిషన్ తిరస్కరించిన సుప్రీంకోర్టు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి 28:** స్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారంనాడు కొట్టివేసింది. ఈ వ్యహహారంపై సుప్రీంకోర్టు త్రిసభ్య కమిటీ- విచారణ జరుపుతున్నందున ఈ దశలో ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించలేమని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో అలహాబాద్ హైకోర్టుకు జస్టిస్ వర్మ బదిలీని కేంద్ర నోటిఫై చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. తన నివాసంలో పెద్ద ఎత్తున నోట్ల కట్టలు కనిపించిన ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంలో మరీ కీలక పరిణామం చోటు చేసుకుంది. దీనిపై ఒకవైపు సీజేఐ ఏర్పాటు చేసిన కమిటీ విచారణ జరుపుతుండగానే, అలహాబాద్ హైకోర్టుకు ఆయనను బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం శుక్రవారంనాడు నోటిఫై చేసింది. భారత రాజ్యాంగంలోని 222వ నిబంధనలోని క్లాజ్ వన్ ద్వారా రాష్ట్రపతి తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుని భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపులు జరిపి, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలాహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలనే సిఫారసు ఆమోదించారని ఆ ఉత్తర్వు తెలిపింది. జస్టిస్ వర్మ అలాహాబాద్ హైకోర్టులో బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించినట్టు పేర్కొంది. జస్టిస్ వర్మపై ఆరోపణల దుమారం నేపథ్యంలో ఆయనను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల సిఫారసు చేసింది. అయితే ఈ నిర్ణయంతో అలబాహాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ విభేదించింది. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుతో సహా దేశంలోని ఏ కోర్టుకు బదిలీ చేయరాదని, ఆయనపై ఉన్న అభియోగాలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని, అభిశంసన చేపట్టాలని, ఆయన పాత కేసుల్లో తీర్పులను కూడా తిరగదోడాలని హైకోర్ట్ బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది.

# పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

● పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హన్మాండ్లు ఝున్సీ రాజేందర్ రెడ్డి



తొలి అక్షరం/పెద్దవంగర: మార్చ్ 28: సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుంది పార్టీ అభివృద్ధి కోసం కష్టపడ్డ నాయకులందరికీ తగిన ప్రాధాన్యత కల్పిస్తాంసోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలకు కాంగ్రెస్ నాయకులు దీటుగా జవాబు ఇవ్వాలిపెద్ద వంగర మార్చి 28తొలి అక్షరం మండల కేంద్రంలోనీ శ్రీ సాయి కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ఎంపీటీసీ క్లస్టర్ మరియు గ్రామ కోఆర్డినేటర్ల పరిచయ వేదిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని,పార్టీ భవిష్యత్తు కార్యచరణ పై నాయకులకు దిశా నిర్దేశం చేసిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝూన్సీ రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ ఝూన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నాడు బిఆర్ఎస్ నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టిన కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచింది కార్యకర్తలు మరియు సోషల్ మీడియా నాయకులే అనీ వారి త్యాగాలతో వారి కృషితో కాంగ్రెస్ పార్టీ అధికారం అధికారంలోకి వచ్చిందనీ నియోజకవర్గ ఇంచార్జ్ ఝూన్సి రాజేందర్ రెడ్డి అన్నారు, పార్టీ నాయకులకు ఏ ఆపద వచ్చిన అండగా ఉంటానని తెలిపారు,మీమీ గ్రామాలలో ఉన్న సమస్యలను నేరుగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని, స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు, రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ప్రచారాలను దీటుగా తిప్పి కొట్టాలని,పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తలకు, నాయకులకు పార్టీలో తగిన ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు, సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అన్ని రంగాలలో అభివృద్ధి దిశలో పయనిస్తుందని, అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని తెలిపారు, త్వరలో సమీపిస్తున్న ఎన్నికలలో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పని చేసి పార్టీ బలోపేతానికి, పల్లెల అభివృద్ధికి దోహదపడాలని తెలిపారుఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు నెహ్రూ నాయక్, మండల కోఆర్డినేటర్లు గంజి విజయపల్ రెడ్డి, రెంటల గోవర్ధన్ రెడ్డి, వివిధ గ్రామల గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల మహిళా అధ్యక్షురాలు, వివిధ గ్రామాల యువజన అధ్యక్షులు, వివిధ గ్రామాల సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, ఏ ఎం సి డైరెక్టర్ లు, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు..

## ఆన్ లైన్ బెట్టింగ్‌ల జోలికి వెళ్లొద్దు



తొలి అక్షరం/పాపన్నపేట, మార్చ్ 28: ఆన్ లైన్ బెట్టింగ్, లు గేమ్ ల జోలికి వెళ్ళి అందమైన జీవితాన్ని నాశనం చేసు కోవద్ద ని పాపన్న పేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్ర వారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఐపిఎల్ మ్యాచ్ లు జరుగుతున్న వేళ ఆన్ లైన్ బెట్టింగ్ లకు పాల్పడి, ఆర్థికంగా నష్ట పోవద్దన్నారు. అలాగే ఆన్ లైన్ గేమ్స్ కూడా , ప్రమాద కర మన్నారు. యువత తెలిసీ, తెలియక ఆన్ లైన్ బెట్టింగ్ ల జోలికి వెళ్ళి, నష్ట పోయి, చివరకు దిక్కుతోచని పరిస్థితి లో ఆత్మ హత్య లకు పాల్పడు తున్నారని తెలిపారు. ఆన్ లైన్ మోసాలకు , బెట్టి ంగ్‌లకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.


## నూతన ఎమ్మెల్సీశ్రీపాల్ రెడ్డినీ కలిసిన డిఎస్‌సీ 2008 కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు



తొలి అక్షరం/నరసింహుల పేట మార్చి 28: నర్సింహుల పేట మండల కేంద్రంలో ఒక ఉపాధ్యాయుని పదవీ విరమణ కార్యక్ర మునకు విచ్చేసిన ఎమ్మెల్సీశ్రీపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువా,బొకే లతో సత్కరించి తమ యొక్క వేతనాలకు సంబంధించిన విధి విధానాలను ఏర్పాటు చేయడంలో కృషి చేయాలని మరియు తక్కువ వేతనం తో సుదూర ప్రాంతంలో ఉద్యోగం చేయడం అనేది భారంగా మారుతున్నందున స్థానికత ఆధారంగా ఉద్యోగాల్లో తీసు కునే విధంగా ప్రభుత్వం తో మాట్లాడి మాకు సహకరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో DSC సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేరుగు.భాస్కర్, రాజరత్నం, శ్రీనివాస్ ,అజయ్, శ్రీలత, స్వప్న, మాధవి, లక్ష్మీ కళ తదితరులు పాల్గొన్నారు

## చిరంజీవి రుద్రసేనారెడ్డి జన్మదిన వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- రుద్రసేనారెడ్డిని దీవించిన యువజన కాంగ్రెస్ నాయకులు అందే మోహన్, ఏపీ మిథున్ రెడ్డి తదితరులు



తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్28: రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి కుమారుడు రుద్రసేనారెడ్డి మొదటి జన్మదిన వేడుకలకు షాద్ నగర్ ఎమ్మెల్యే,వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. రాజేంద్రనగర్ లోని ఆనంద్ కన్వెన్షన్‌లో జరిగిన జన్మదిన వేడుకకు ఎమ్మెల్యే శంకర్ తోపాటు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందేమోహన్, యువ నేత ఏపీ మిథున్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. చిరంజీవి రుద్రసేనారెడ్డికి ఆశీర్వాదాలు అందజేశారు.

## ఉగాది తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

- చేసిన జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత

- 100 గ్రంథముల శతాధిక కర్త శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధనంద యోగీశ్వరులు స్వామి

తొలి అక్షరం/జోగులాంబ గద్వాల మార్చి 28: జోగులాంబ గద్వాల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరిత క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం త్రైతసిద్దాంతము వారి తెలుగు క్యాలెండర్ ఉగాది పర్వదినం సందర్భంగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, నియోజకవర్గ ఇంచార్జీ సరిత చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం సరిత మాట్లాడుతూ గద్వాల జిల్లా ప్రజలందరికీ మొదట ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.. భగవద్గీత లోని ప్రతి శ్లోకం దేవునికి దగ్గరయ్యే విధంగా ఉంటుంది ప్రతి ఒక్కరు ఇందూవు భగవద్గీత చదవాలి ప్రతి శ్లోకం శరీర పరిధి దాటి చెప్పలేదని తెలియజేశారు భగవద్గీత ఇది మత గ్రంథం కాదని,దైవ గ్రంథమన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూంకుంట కృష్ణయ్య గౌడ్,జనార్ధన్ రెడ్డి,బి.ఆర్.ఇమ్మనేయిల్,జమ్మిచేడు రాము, పాల్వాయి అయ్యప్ప, సత్యం,త్రైత సిద్దాంత కమిటీ సభ్యులు బీచుపల్లి, వెంకటేష్ తదితరులు ఉన్నారు..



## దంతాలపల్లి మజీద్ నందు రంజాన్ దావతే ఇఫ్తార్ విందులో ఏఎంసి వైస్ చైర్మన్ బట్టునాయక్

● పాల్గొన్న తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్ రావ్, ఎంపీడీఓ వివేక్ రామ్








తొలి అక్షరం/దంతాలపల్లి, మార్చి 28: శుక్రవారం రోజు స్థానిక దంతాలపల్లి మండల కేంంద్రంలో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ ఆదేశానుసారం ముస్లిం మత పెద్ద అయిన జానీపాషా ఆధ్వర్యంలో రంజాన్ మాసంలో నిర్వహించే దావతే ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిదు లు గా విచ్చేసిన ఏఎం సి వైస్ చైర్మన్ బట్టునాయక్, తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్ రావ్, ఎంపీడీఓ వివేక్ రామ్ హాజరై విందు లో పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం రంజాన్ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి నిధులు మంజూరు చేయడం సంతోషకరం అని ముస్లిం పెద్దలు కొనియాడారు.ఈ కార్యక్రమం లో ఎంపీ ఓ అఫ్సర్ పాషా, ఆర్ ఐ నజుమోద్దీన్,పత్రిక విలేకరులు, మీడియా మిత్రులు,ముస్లిం మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య

● విగ్రహ దాత తండా ఉపేంద్ర యాదవ్..

తొలి అక్షరం/దంతాలపల్లి, మార్చి 28: తెలంగాణ రైతాంగా సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య విగ్రహ ప్రతిష్టాపన కొరకు దంతాలపల్లి మండలంలోని యాదవులు ఉత్సాహంతో ముందుకు రావడంతో, దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో రాష్ట్రంలోని యాదవులందరూ ఐక్య ఉద్యమాలు చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసుకున్న ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షురాలు తండా ఉపేంద్ర యాదవ్ పాల్గొని దొడ్డి కొమరయ్య విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యుల కోరిక మేరకు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని తన సొంత ఖర్చులతో తయారు చేసి ఇస్తానని దొడ్డి కొమురయ్య విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యుల సమక్షంలో తెలిపడం జరిగింది. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు తండా ఉపేంద్ర యాదవ్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు, అభినందనలు తెలియజేస్తూ, దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో యాదవులందరినీ కలుపుకొని యాదవుల గొప్పతనాన్ని తెలుపుతూ యాదవ సమాజ అభివృద్ధి కోసం, సామాజికంగా రాజకీయంగా ఎదిగే విధంగా తమ వంతు పోరాటాలు చేస్తామని, అడిగిన వెంటనే దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని సొంత ఖర్చులతో ఏర్పాటు చేసి ఇస్తామని చెప్పిన ఉపేంద్ర యాదవ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డి కొమరయ్య విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు ఉడుగుల ఐలేష్ యాదవ్, ఆవుల సురేష్ యాదవ్, బొల్లు వీరన్న యాదవ్, గుండాల ఐలయ్య యాదవ్, కొండ వెంకన్న యాదవ్, బెల్లి సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ ఎగ్జామినేషన్ విజేతకు స్వీట్ తినిపిస్తున్న ఎస్ఐ



తొలి అక్షరం/నెక్కొండ మార్చి 28: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ ఎగ్జామినేషన్ ( ఏ ఐ బీఈ ) ఉత్తీర్ణత సాధించిన గిరిజన విద్యార్థి ను మాలోతు.వెంకన్న జాదవ్ కు స్వీట్ తినిపిస్తున్న నెక్కొండ మండల ఎస్సై మహేందర్ నెక్కొండ మండల ఎస్సై మహేందర్ మాట్లాడుతూగిరిజన విద్యార్థి మాలోతు. వెంకన్న జాదవ్ ఒక మారుమూల తండా నుంచి ఎల్.ఎల్.బి పూర్తిచేసుకుని ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ ఎగ్జామ్ ఉత్తీర్ణత సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేసినారు. విద్యను నిర్లక్ష్యం చేయకుండా ఒక పట్టుదలతో చదువుకొని గిరిజన విద్యార్థులు వివిధ ఉన్నతమైన స్థానాలలో, మరియు హోదాలలో ఉండాలని తన భావం వ్యక్తం చేసినారు. యువత డ్రగ్స్ కు బానిస అవ్వకుండా ఉండాలని, ఏకగ్రతతో విద్యను నిర్లక్ష్యం చేయకుండా, మరియు చెడు వ్యసనాలకు బానిసవ్వ కుండా మరియు ఆల్కహాల్ కు బానిసవకుండా ఉండాలని సూచించినారు.

## ఇస్లాంలో అత్యంత పవిత్రమైన పర్వదినం రంజాన్

● గంట్లవెల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఆవ జగన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్





తొలి అక్షరం/ఫరూఖ్ నగర్, మార్చ్28: ఇస్లాం మతంలో అత్యంత పవిత్రమైన మాసంగా, పర్వదినంగా ముస్లింలు రంజాన్ ను జరుపుకుంటారని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు.శుక్రవారం ఫరూఖ్ నగర్ మండలం గంట్లవెల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు ఆవ జగన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. రంజాన్ మాసం ముస్లింల భక్తిశ్రద్ధలకు నిదర్శనమని, దయ, సహనం పెంపొందుతాయని అన్నారు. రంజాన్ మాసంలో ఎవరైతే ఉపవాస దీక్ష చేస్తారో వారిలో ఆధ్యాత్మిక శుద్ధి జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో మతాలకు అతీతంగా పర్వదినాలను జరుపుకోవడం ఆనవాయితీ అని, అన్ని వర్గాల ప్రజలు అన్ని మతాలకు సంబంధించిన పర్వదినాలలో, వేడుకల్లో పాల్గొని తమ మానవత్వ భావాన్ని చాటుతారని తెలిపారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని గ్రామంలో జగన్ ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి, మన్నె కవిత నారాయణ, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, నటరాజ్, వీరేశం గుప్తా, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచులు రంగయ్య గౌడ్, పల్లె శ్రీనివాస్ రెడ్డి, నరసింహా నాయకులు ఫారూఖ్, అంజయ్య, కిరణ్ గౌడ్, ఆనంద్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే రాంచందర్ నాయక్‌కు మంత్రి పదవి కేటాయించాలి

### - కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్



**తొలి అక్షరం/నర్సింహులపేట, మార్చి28:** డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ కు మంత్రి పదవి కేటాయించాలని నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం తొలి అక్షరంముతో ఆయనమాట్లాడుతూ నిరంతరం ప్రజల వెంట ఉండి ప్రజా సమస్యలు తెలుసుకొని డోర్నకల్ గడ్డపై అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఆషామాషి కాదని అధిష్టానం దీన్ని గుర్తించాలని కోరారు.ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ కు తప్పకుండా మంత్రి పదవి కేటాయించాలని కార్యకర్తలు మరింత రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తారని,కాంగ్రెస్ పార్టీ అందజేస్తున్న సంక్షేమ పథకాలను మరింత ప్రజల్లోకి తీసుకువెళ్తారని అన్నారు.నిత్యం ప్రజల్లో ఉండి సేవ చేస్తున్న ప్రజా ప్రతినిధులను టిపిసిసి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించాలని కోరారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే



**తొలి అక్షరం/వనపర్తి :** పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలోని మసీదులో శుక్రవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారుఈ సందర్బంగా ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి, ఉపవాస దీక్ష విరమించ చేశారు.బిఈ కార్యక్రమంలో, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బాలనాగయ్య, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, డి.రమేష్, డీలర్ విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మన భవిష్యత్ మనమే నిర్మించుకుందాం, భావితరాల భవిష్యత్తుకు కదలిరండి: ఆవుల రాజేష్ యాదవ్



**తొలి అక్షరం/రామగుండం:** 30 మార్చి 2025 న ఆదివారం రోజున ఉగాది ని సందర్భంగా ఉదయం 10గంటలకు యాదవ చారిటబుల్ ట్రస్ట్ అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో స్వస్తి శ్రీ విశ్వ వసు నామ సంవత్సర ఉగాది పురస్కార్- 2025ను కార్యక్రమ స్థలము: రాధాకృష్ణగార్డెన్ రంగాపూర్ పెద్దపల్లిలో నిర్వహిస్తున్న కార్యక్రమముకు యాదవ కుటుంబ సభ్యులందరినీ పేరుపేరునా ఆహ్వానిస్తూ రామగుండం నియోజకవర్గంలో యాదవ కుల బంధువులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని రామగుండం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రాజేష్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కులమతాలకు అతీతంగా కలిసి మెలిసి పండుగలు జరుపుకుందాం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**తొలి అక్షరం/మహబూబ్నగర్:** కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి పండుగలు జరుపుకుందాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. రంజాన్ ఉపవాస దీక్షలు పురస్కరించుకుని మహబూబ్ నగర్ పట్టణం లోని షాషాబ్ గుట్ట, సద్దల గుండు మజీద్ లలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అనంతరం ముస్లిం సోదరులతో ఉపవాస దీక్షలు విరమింప చేశారు. ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం లో మీరు చేసిన ప్రార్థనలు ఫలించాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, అవేజ్, నాయకులు శ్రీనివాస్ యాదవ్, కిరణ్ కుమార్, పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో పిఆర్టియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ












**● భారీగా తరలివచ్చిన పిఆర్టియు సంఘం నాయకులు ● పదవి విరమణ వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ ● ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి**

**తొలి అక్షరం/నరసింహుల పేట, మార్చి 28:** ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని ఖమ్మం-నల్లగొండ-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఫంక్షన్ హాల్ లో పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షుడు ఎర్ర పూర్ణచందర్.ఆధ్వర్యంలో ఎమ్మెల్సీని శాలువాలు పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తన గెలుపు ఉపాధ్యాయ ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. ఈ ఎన్నికలో రాజకీయ, కార్పోరేట్ శక్తులను పక్కనపెట్టి ఉపాధ్యాయుడిగా ఉన్న తనని మండలికి పంపిచ్చారన్నారు. ఏ నమ్మకంతో అయితే తనను గెలిపించారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారుత్వరలోనే సీపీఎస్ రద్దు, ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు, పెండింగ్ డీఏలు, పీఆర్సీ, గురుకుల ఉపాధ్యాయ సమస్యలు, కేజీబీవీ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తన గెలుపునకు కృషి చేసిన ప్రతి పీఆర్టీయూ కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పీఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో శ్రీపాల్ రెడ్డిని శాలువా, పూలమలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మండల కేంద్రంలో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మొదటిసారి రావడంతో ఆయనకు మెయిన్ సెంటర్ నుండి గుడి వరకు బైక్ ర్యాలీ తీసి బానసంచారాలతో కాల్చి ఘనంగా ఆహ్వానించారు అనంతరం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు మండల కేంద్రంలో మండల ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శ్రీనివాస స్వామి అనురాధ పదవి విరమణ వేడుకలకు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి హాజరై వారిని సాల్వతోసన్మానించారు.రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి సంజీవ. ఎంఈఓరామ్మోహన్ రావు. జానకి సుమన. విష్ణువర్ధన్ రెడ్డి. హనుమాన్ వెంకట్ రెడ్డి. ఎల్లారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి చంద్రమౌళి నిరంజన్ రెడ్డి మోహన్ రెడ్డి వీరేందర్ నగేష్ కర్ణాకర్ రెడ్డి రాజు జగన్ మరియు ప్రాథమిక సభ్యులు తోపాటు తదితరులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు తోపాటు పాల్గొన్నారు

# తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి

**● రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్‌గా ఐలేష్ యాదవ్ ● రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొండా వెంకన్న యాదవ్ ● నియామక పత్రం అందజేసిన అధ్యక్షులు తండ ఉపేంద్ర యాదవ్..**



**తొలి అక్షరం/దంతాలపల్లి, మార్చి 28:** దంతాలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకురాలు, రాష్ట్ర అధ్యక్షులు తండా ఉపేంద్ర యాదవ్ హాజరై వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగినటువంటి యాదవులు ఆర్థికంగా ఎంతో బలంగా ఉన్నప్పటికీ సామాజికంగా రాజకీయంగా అనుకున్న స్థాయిలో అభివృద్ధి కాలేదని, హిందూమతంలోని భగవద్గీతను ప్రపంచానికి పరిచయం చేసిన శ్రీకృష్ణుని వంశానికి చెందిన యాదవులు గత కొన్ని వేల సంవత్సరాల క్రితం రాజులుగా, రాజ్యాధిపతులుగా చంద్రవంశ చక్రవర్తులుగా రాజ్యాలనే లేనటువంటి నీతికి నిజాయితీకి మారుపేరుగా ఒక బ్రాండ్ ఇమేజ్ ని సంపాదించుకున్నటువంటి వ్యక్తులు క్రమ క్రమంగా రాజ్యాధికారాన్ని కోల్పోయి ఇప్పుడున్న రాజకీయాలకు, రాజకీయ నేతలకు సలహాదారులుగా, సూత్రధారులుగా, రెండవ స్థాయి లీడర్లుగా మిగిలిపోయినటువంటి యాదవులు రాబోయే రోజుల్లో గత తరతరాల చరిత్రను పునికి పుచ్చుకొని కిందిస్థాయి వార్డు మెంబర్ల నుండి రాష్ట్రంలో అత్యున్నతమైన స్థాయి ముఖ్యమంత్రి వరకు యాదవ బిడ్డలు ఎదగాలని వారు అన్నారు. అటువంటి స్థాయికి ఎదగాలంటే గ్రామస్థాయి నుండి యాదవులను చైతన్యవంతం చేస్తూ మన చరిత్రను గ్రామాల్లో ఉన్నటువంటి ప్రతి వ్యక్తికి చేరదీస్తూ రాష్ట్రంలో ఉన్న యాదవులందరినీ చైతన్యవంతం చేసే విధంగా యాదవ హక్కుల పోరాట సమితి పనిచేస్తుందని తెలిపారు. యాదవుల్ని చైతన్యవంతులుగా చేసే కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో యాదవ హక్కుల పోరాట సమితిని బలోపేతం చేసేందుకు యాదవ హక్కుల పోరాట సమితి సంఘాన్ని రాష్ట్రంలో నలుమూలల బలోపేతం చేస్తూ యాదవ సమాజాన్ని అభివృద్ధి చేసే దిశలో భాగంగా అటువంటి నాయకత్వాన్ని ఏర్పాటు చేసుకునే విధంగా ముందుకెళ్లాలని యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఊడుగుల ఐలేష్ యాదవ్ కు బాధ్యతలు అప్పగిస్తూ వారికి నియామక పత్రాన్ని అందజేశారు. అలాగే రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొండా వెంకన్న యాదవ్ ని నియమించారు.ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన ఐలేష్ యాదవ్ మాట్లాడుతూ నా పైనమ్మకంతో, నాకు ఈ బాధ్యతలు అప్పగించిన తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి ఫౌండర్, అధ్యక్షులు తండా ఉపేంద్ర యాదవ్ కు ధన్యవాదాలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో యాదవ సమాజాన్ని రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చేసే దిశగా నా వంతుగా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్రంలోని యాదవ జాతిని మొత్తం ఏకం చేసి రాజ్యాధికారం వైపు అడుగులేసే దిశగా పయనిస్తానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవులు ఆవుల సురేష్ యాదవ్, గుండాల ఐలయ్య యాదవ్, బొల్లు వీరన్న యాదవ్, బెల్లి సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హిందు వాహిని ఆధ్వర్యంలో శ్రీ రాముని శోభయాత్ర పోస్టర్ విడుదల

**● శోభాయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే శంకర్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ● అందరికీ ఆదర్శం శ్రీరామచంద్రుడు ● విశ్వహిందూ పరిషత్ నేత బండారు రమేష్ ● హిందూ వాహిని ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల కార్యక్రమానికి ప్రముఖులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్28:** అందరికీ ఆదర్శం శ్రీరామచంద్రుడని ఆయన రామపాలన స్ఫూర్తితో హిందూ బంధువులు ఏకమై ఐక్యత చాటాలని విశ్వహిందూ పరిషత్ నేత బండారు రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప సమావేశ మందిరంలో హిందు వాహిని అధ్యక్షుడు గుడాల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీరామ శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, యువనేత చెట్ల వెంకటేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 6న సాయంత్రం నాలుగు గంటలకు శోభాయాత్ర కార్యక్రమం ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున దిగ్విజయవంతం చేయాలని బండారు రమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ శోభాయాత్ర ఒక గొప్ప కార్యక్రమమని, ఆదర్శ పాలనను అందించి రామరాజ్యాన్ని స్థాపించిన గొప్ప యుగపురుషుడు శ్రీరామచంద్రుడని ఆయన చూపించిన మార్గం పాలన దిశా నిర్దేశం అందరికీ శిరోధార్యం కావాలని, ఈ కార్యక్రమాన్ని హిందూ బంధువులు అందరూ పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరామచంద్రుడు అందరివాడని కుల మతాలకు అతీతంగా ప్రజలను తన కన్న బిడ్డల పాలించిన మహనీయుడని అన్నారు. శ్రీరామచంద్రుడి ప్రతి అంశం ఈ సమాజానికి ఆదర్శమని, రామరాజ్యాన్ని స్థాపించి నిష్పక్షపాతంగా పాలించి ప్రజలను రంజింపజేసిన ఏకైక లోకనాయకుడు శ్రీరామచంద్రులని అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో చేపట్టిన శోభాయాత్ర కార్యక్రమాన్ని ప్రజలందరూ కులమతాలకు అతీతంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాబయ్య మాట్లాడుతూ శ్రీరామనవమి శోభాయాత్ర స్ఫూర్తితో హిందువు సోదరులంతా ఐకమత్యంగా తరలిరావాలని యాత్రను దిగ్విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శోభాయాత్ర ఏప్రిల్ 6న సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభం కాబోతుందని ప్రతి హిందూ సోదరుడు ఈ కార్యక్రమానికి తరలివచ్చి ఐక్యతను ప్రదర్శించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బండారి రమేష్, అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అగ్గనూరు విశ్వం, చెట్ల వెంకటేష్ హిందూ వాహిని అధ్యక్షుడు గుడాల రమేష్, హిందూ వాహిని జిల్లా కో కన్వీనర్ సల్ల మహేష్, అమ్మాపురం శేఖర్ గౌడ్, విశ్వహిందూ పరిషత్ నాయకులు మఠం రాచయ్య, మల్చలం మురళి, హరి భూషణ్ , క్యామ మహేష్, మంగ శ్రీశైలం, శ్రవణ్, సాయి గౌడ్, కాసోజీ శివ, శివశంకర్, అమ్ములు, మ్యాడమోని మధు, చెరకు శివ,రాజు, శ్రీనాథ్, కిరణ్ గౌడ్, అజయ్, ప్యాట అశోక్, మోహన్ సింగ్, కుడుములు బాలరాజ్, కాంగ్రెస్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, రఘునాయక్, విశ్వం, బస్వం, లింగారెడ్డి గూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ స్థానం కల్పించాలి..

- ఎల్‌హెచ్‌పిఎస్ డిమాండ్..





**తొలి అక్షరం/నెల్లికుదురు,మార్చి 29:** త్వరలో చేపట్టబోయే రాష్ట్ర మంత్రివర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.శుక్రవారం నెల్లికుదురు మండల కేంద్రంలో హేల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు గుగ్లోత్ బాలాజీ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహబూ బాబాద్ శాసనసభ్యులు గిరిజన ముద్దుబిడ్డ డాక్టర్ భూక్య మురళినాయక్ కు రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో అవకాశం ఇవ్వాలని మహబూబాబాద్ జిల్లా రాష్ట్రంలోని అతి ఎక్కువ గిరిజనుల జనాభా ఉన్నటువంటి వెనుకబడిన ప్రాంతంగా ఉండగా.ఈ జిల్లా కేంద్రంలోని డాక్టర్ భూక్యా మురళి నాయక్ తన వైద్య వృత్తితో గత రెండు దశాబ్దాలుగా వైద్య వృత్తిలో అనేకమంది పేద బడుగు బలహీన వర్గాలకు వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు.గిరిజన తండా గూడాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి పేద గిరిజన బిడ్డలకు అనేక సేవలందించడంభూక్యా మురళి నాయక్ మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి నీకార్సయినా కాంగ్రెస్ కార్యకర్తగా వీరి కుటుంబం ప్రజాప్రతినిధులుగా ప్రజలకు సేవలందించరాని.కాంగ్రెస్ పార్టీనీ అధికారలోకి తీసుకరావాడని అహర్నిశలు కష్టపడి, 2023 శాసనసభ ఎన్నికలల్లో ఎమ్మెల్యేగా నిలబడి మహబూబాబాద్ నియోజకవర్గాన్ని 50వేల భారీ మెజారిటీతో గెలవడం జరిగిందని ప్రస్తుతంకాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలను పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ఇందిరమ్మ రాజ్యం అంటేనే బడుగు బలహీనుల కాంగ్రెస్ పార్టీ అనీ నమ్మి భవిష్యత్తులో రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడానికి అనేక రకాలుగా కష్టపడు తున్నారన .మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. మానుకోట జిల్లాకు మంత్రి ఇవ్వడంతోనే జిల్లా అభివృద్ధి సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎల్ హెచ్ పి ఎస్ మండల నాయకులు బొజ్జ. నాయక్ ఏఎంసి డైరెక్టర్ భాస్కర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస నాయక్. రాజు నాయక్ లింగ నాయక్. వెంకన్న పిఎసిఎస్ డైరెక్టర్ మంగీలాల్ నాయక్ సురేష్ నాయక్, మోహన్ నాయక్ శీను నాయక్, తోరియా రమేష్ నాయక్ ,నరేష్. ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు కార్యకర్తలు. పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాది ముబారాక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి కార్యక్రమం

- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" ● రూ. 3 కోట్ల విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత ● ఉగాది, రంజాన్ పండగలకు ముందు చెక్కుల పంపిణీతో ఆనందంలో లబ్ధిదారులు





**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్28:** రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం నడుస్తోందని.. ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొండంత అండగా నిలబడుతుందని ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు కావలసిన అవసరాలను సమకూ ర్చుతూ ముందుకు సాగుతున్నామని ఇందులో ఇలాంటి సందేహం లేదని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రజలకు స్వయంగా అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా మండలాలైన ఫరూక్ నగర్, కొత్తూరు, కొందుర్గు, చౌదరిగుడ, కేశంపేట,నందిగామ మండలాలకు చెందిన 65 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ. 24లక్షల 5 వేల రూపాయలను చెక్కులను స్వయంగా అందజేశారు. అదేవిధంగా కొత్తూరు మండలానికి చెందిన 28 మంది లబ్ధిదారులు, కొందుర్గు మండలానికి చెందిన 53, చౌదరిగుడా మండలానికి చెందిన 42 మంది లబ్ధిదారులు, కేశంపేట మండలానికి చెందిన 79 మంది, నందిగామ మండలానికి చెందిన 16 మందికి మొత్తం 218 మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల కింద ప్రభుత్వం రూ. 2 కోట్ల 18 లక్షల 10 వేల 116 రూపాయల చెక్కులను అందజేసినట్టు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. దాదాపు మూడు కోట్ల రూపాయల వరకు ప్రజలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఈ ఒక్కరోజు అందజేసినట్టు తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు పనిచేస్తారని ఇందులో ఎలాంటి అనుమానం లేదని అన్నారు.తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి ,మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మండల పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, జంగా నరసింహా యాదవ్, చలివేంద్రం పల్లి రాజు, హరినాథ్ రెడ్డి, కే చెన్నయ్య, సుదర్శన్ గౌడ్, గంద్రాతి బాలరాజు గౌడ్, కొమ్ము కృష్ణ, కుమార్ గౌడ్, చంద్రకాంత్, వై. యాదగిరి యాదవ్, చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, సీతారాం, లింగారెడ్డిగూడెం అశోక్,జాంగారి రవి,సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా పంపిణీ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు

**తొలి అక్షరం/మంథని: మార్చి 28:** అక్రమంగా ప్రజా పంపిణీ బియ్యాన్ని రవాణా చేస్తున్నారని అందిన సమాచారం మేరకు మంథని పోలీస్,సివిల్ సప్లయర్ ఇన్స్పెక్టర్ మంథని, బట్టుపల్లి గ్రామ శివారు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్నటువంటి ట్రాలీ TS 11 Uc 0965 బండిని తనిఖీ చేయగా అందులో ప్రజా పంపిణీ బియ్యం ఇరవై మూడు ప్లాస్టిక్ సంచులలో పన్నెండు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ఎటువంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తున్నారు.ఈ బియ్యం గురించి డ్రైవర్ను అడగగా తన పేరు గొం తి నరసయ్య /లచ్చయ్య వయస్సు:40 సంవత్సరాలు ఎస్టి నాయకపాడు అడవి సోమనపల్లి అని తెలిపి తన ఓనరైన వేముల మహేష్ అడవి సోమన్ పల్లి అతను చెప్పిన విధంగా మహారాష్ట్రలోని సిరివంచకు తరలిస్తున్నట్లు తెలియజేసినాడు.ఇట్టి రేషన్ బియ్యం ను అక్రమంగా తరలిస్తున్నటువంటి వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని మంథని ఎస్ఐ రమేష్ తెలిపారు.




# ముస్లింలకు రంజాన్ పవిత్రమైన మాసం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- ముస్లిం ప్రజలకు ప్రభుత్వం ఇఫ్తార్ విందు
- విందుకు హాజరైన ఎమ్మెల్యే వీరపల్లి శంకర్, ఆర్డిఓ సరిత,తహాసిల్దారులు,ముస్లిం పెద్దలు, తదితరులు





**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్28:** ముస్లింలకు రంజాన్ మాసం అతి పవిత్రమైనదని షాద్ నగర్ నియోజకవర్గం రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం సాయంత్రం నియోజకవర్గ ముస్లిం ప్రజల కోసం ప్రభుత్వం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసింది. స్థానిక ఆర్డిఓ సరిత నేతృత్వంలో జరిగిన ఇఫ్తార్ విందుకు ఆరు మండలాల ఎమ్మార్వోలు, సిబ్బంది ఏర్పాట్లను సమీక్షించారు. అదేవిధంగా ఎమ్మెల్యే శంకర్ తో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, మైనార్టీ నేత మహమ్మద్ ఇబ్రహీం, జమ్రుద్ ఖాన్, అసద ముక్తార్ అలీ, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, చెన్నయ్య బసవ, అందే మోహన్ సర్వర్ పాషా, అల్తాఫ్ హుస్సేన్, సయ్యద్ ముక్తదీర్ అలీ, సయ్యద్ మనన్ తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీడ్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు దోహదపడుతాయని ఎమ్మెల్యే తెలిపారు. పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లింలకు ప్రభుత్వం ఇఫ్తార్ విందు అధికారికంగా ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే ప్రార్థనలు నిర్వహించారు.

# బైరాన్‌పల్లిలో రంజాన్ ఇఫ్తార్ విందు

- పాల్గొన్న బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్
- గ్రామ మాజీ సర్పంచ్ బైకని వెంకటయ్య ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు





**తొలి అక్షరం/కేశంపేట, మార్చ్28:** రంజాన్ మాసం చివరి శుక్రవారం పురస్కరించుకొని కేశంపేట మండలం భైరఖాన్ పల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ పాల్గొని ముస్లింలకు పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ మాజీ సర్పంచ్ బైకని వెంకటయ్య ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. నెలరోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో రంజాన్ ఉపవాస దీక్షలను చేపట్టి అల్లా కృపకు పాత్రులు కావడం ముస్లింల భక్తికి నిదర్శనం అని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ అభిప్రాయపడ్డారు. రంజాన్ మాసం ఇస్లాం మతస్తులకు మహా భక్తితో కూడుకున్న గొప్ప మాసమని, ఈ మాసంలో ఉపవాస దీక్షలు చేస్తే సకల శుభాలు కలుగుతాయని అన్నారు. కులమతాలకతీతంగా అన్ని పండుగలను ఘనంగా జరుపుకోవడం మన ప్రాంత సంస్కృతికి నిదర్శనం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ సర్పంచులు కృష్ణయ్య, వెంకట్ రెడ్డి, నవీన్ కుమార్, నాయకులు యాదగిరి, ద్రోణాచారి, జహంగీర్, నజీర్ అలీ, పాష, బాబ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గడ్డమీద బహుజన రాజ్యం స్థాపిద్దాం

- డాక్టర్ సిహెచ్ భద్ర పిలుపు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మార్చి28:** సామాజిక తత్వవేత్త ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర ఆధ్వర్యంలో బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ప్రముఖ పర్యావరణవేత్త బహుజన ఉద్యమకారుడు ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ కార్యవర్గ సభ్యుడు బిఎస్పి పార్టీ తెలంగాణ రాష్ట్రం సెంట్రల్ కోఆర్డినేటర్ గా నియమితులైన ప్రపంచ పర్యావరణ సంస్థ కార్యవర్గ సభ్యులు దాగిల్ల దయానందరావు అభినందన సభల డాక్టర్ సిహెచ్ భద్ర,సంస్థ సలహాదారులు గ్రాండ్ మాస్టర్ గల్లా ప్రకాష్ మాట్లాడుతూ...తెలుగు రాష్ట్రాలలో బహుజన వాదం ఒక అగ్నిపర్వతంలాగా బద్దలు కొడుతూ ముందుకు సాగుతుంది అని అన్నారు.ఈ కీలక సమయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం మాన్యశ్రీ కాన్షిరామ్ ఈ దేశంలో ఎవరూ చేయలేనని త్యాగాలు చేశారన్నారు. బహుజన సమాజాన్ని తన కుటుంబంగా భావించి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో బహుజన రాజ్యాన్ని స్థాపించిన మహెూన్నత నాయకుడు అని కొనియాడారు. ఆశయాలతో మన బీఎస్పీ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహన్జి కుమారి మాయావతి ఆశయాలను గత 30 సంవత్సరాలుగా నిరంతరం పని చేస్తూ ఒకే పార్టీని ఒకే సిద్ధాంతాన్ని నమ్ముకొని దయానంద రావు ఉన్నారు అని అన్నారు. ఈరోజు చాలామంది డబ్బు కోసం పదవుల కోసం కులం కోసం మతం కోసం సిద్ధాంతాలు తుంగలో తొక్కి పుటకు వేషం రోజుకో పార్టీల తిరుగుతున్న ఈ తరుణంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలో తెలుగు రాష్ట్రాలలో బహుజన రాజ్యం రావాలని ముఖ్యంగా బీసీలు ముఖ్యమంత్రి పీఠం ఆదేశించాలని బి.ఎస్.పి పార్టీ జెండా మోస్తూ పార్టీకి తన జీవితాన్ని అంకితం చేసిన మహెూన్నత గొప్ప నాయకుడు దయానంద రావుని దయానందరావు అంబేద్కర్ సిద్ధాంతాలను 100 100% పాటిస్తూ తన ఇద్దరు పిల్లలు చనిపోయిన కూడా పార్టీ కోసం పార్టీ సిద్ధాంతాల కోసం బహుజన రాజ్య స్థాపన కోసం ఎన్ని కష్టాలు ఎదురైనా ఎన్ని అవమానాలు ఎదురైనా జీవితంలో ఎన్నో త్యాగాలు చేసి ఒకటే జీవితం ఒకటే పార్టీ ఒకటే జెండా ఒకటే సిద్ధాంతం అది బహుజన రాజ్యం సిద్ధాంతమని నమ్మినవాడు ఏ ప్రలోభాలకు లొంగనివాడు ఇటువంటి గొప్ప నాయకున్ని సన్మానించుకోవడం అంటే యావత్ బహుజన సమాజాన్ని సన్మానించడమే భద్ర వారిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ తెలంగాణ రాష్ట్ర సెంట్రల్ కోఆర్డినేటర్ గా నియమితులైన దయానందరావు మాట్లాడుతూ...నేను ఎప్పుడూ పార్టీ సిద్ధాంతాలను ఆశయాలను ముందు తీసుకెళ్లడానికే పని చేస్తాను తప్ప నా వ్యక్తిగత ఎజెండా కోసం జెండా కోసం పని చేయను కులం మతం ప్రాంతంతో సంబంధం లేకుండా మహానీయుల ఆశయాల కోసం మహనీయుల సిద్ధాంతాల కోసం ఈ జీవితాన్ని అంకితం చేశాను ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో మునుపెన్నడూ లేని విధంగా గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో బహుజన రాజ్యాన్ని స్థాపించాలని మహనీయుడు భరతమాత ముద్దుబిడ్డ మన బీఎస్పీ పార్టీ వ్యవస్థాపకులు మాన్య శ్రీ కాన్షి రామ్ ఎన్నో అద్భుతమైన ప్రయత్నాలు ప్రయోగాలు చేశారు ఆనాడు ఉన్నటువంటి నాయకుల స్వార్థానికి మన బహుజన రాజ్యం రాకుండా బలైపోయింది కానీ భవిష్యత్తులో దానిని తప్పకుండా సరిదిద్దుతాం ముఖ్యంగా భద్ర బహుజన ఉద్యమకారులను కలుపు కొని తెలుగు రాష్ట్రాలలో ఒక ప్రత్యామ్నాయ వేదిక ఏర్పాటు చేస్తాం ముఖ్యంగా యువతను మహిళలను బీసీలను ఎస్సీలను ఎస్టీలను అగ్రవర్ణ పేదలకు దామాషా ప్రకారంగా టికెట్లు కేటాయిస్తాను వారి గెలుపు కోసం ఈ రోజు నుంచే ప్రయత్నం చేస్తాం కాన్సిరాం చెప్పిన బాటలో బెహన్జి కుమారి మాయావతి ఆశయాలు నెరవేర్చడానికి నా కంఠంలో ఊపిరి ఉన్నంతవరకు పనిచేస్తానని మీ అందరి సాక్షిగా ప్రమాణం చేసి చెప్తున్నాను ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థలు నేను కార్యవర్గ సభ్యుడిగా ఉండడం భవిష్యత్తులో బహుజన రాజ్యాన్ని పర్యావరణ ఉద్యమాన్ని సమానంగా తీసుకుని వెళ్తానని బహుశా అంతా పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో భాగస్వాములు చేయడం కోసం మంచి నీరు మంచి గాలి మంచి భూమి మంచి ఆహారం కోసం మంచి ఆరోగ్యం కోసం మన ప్రపంచ పర్యావరణ చేస్తున్న అన్ని కార్యక్రమాలలో నా బహుజన జాతి ముందు వాసులు నిలుపుతాను ఈరోజు ఈ దేశ సంపదని అగ్రవర్ణాల దోచుకుంటే పర్యావరణ కాలుష్యానికి బలైపోతుంది నా బహుజన కుటుంబం వారందరినీ మేల్కొల్పి గ్రీన్ విప్లవం నీల్ విప్లవం కలిసి పనిచేస్తుంది భవిష్యత్తులో యువత పెద్ద ఎత్తున బిఎస్పి లోకి రావాలి తెలంగాణ గడ్డమీద మన బహుజన రాజ్యాన్ని స్థాపిద్దామని మీ అందరికీ పిలుపునిస్తున్నాను అన్నారు. వివిధ ప్రజాసంఘాల నాయకులు పెద్ద మొత్తంలో పాల్గొని దయానందరావు ని అభినందించారు శుభాకాంక్షలు తెలిపారు.పర్యావరణవేత్తలు నిఖిల్ రిజ్వాన్ శ్రీనివాస్ సీనియర్ జర్నలిస్టు లక్ష్మీనారాయణ రాజేష్ ప్రశాంత్ పాల్గొన్నారు.

# నీతిమాలిన రాజకీయాలు పనిచేయవు !

ఎన్నికలంటేనే తిమ్మిని బమ్మిని చేయడం..ఎత్తులు పైఎత్తులు వేయడం....ఎదుటి వారిని బురిడీ కొట్టించడం.. అబద్దాలు చెప్పడం..ఆచరణ సాధ్యం కాని హామీలు గుప్పించడం.. ఓటర్లను ప్రలోభ పెట్టడం...ఇవన్నీ సర్వసాధారణం. మనమెంత నిజాయితీగా ఉన్నా..ఎదుటివారు అనుసరించే ఎత్తులను గమనించి ముందుకు సాగాలి. మనం నిజాయితీగా ఉంటూనే చెడును దునుమాడే ధైర్యం కూడా సొంత చేసుకోవాలి. రాజకీయంగా మనమెంత బలంగా ఉన్నా.. ఎదుటి పక్షం మనపై నిరంతరం బురదజల్లే ప్రయత్నం చేస్తుంది. బట్టకాల్చి మీద వేస్తుంటారు... ఇలాంటి అనుభవాలు మనకు లేకున్నా భరించాల్సిందే. అయితే వీటిని దీటుగా ఎదుర్కోవాలి. గట్టిగా తిప్పికొట్టాలి. ముల్లును ముల్లుతోనే తీయాలన్న సామెతను ఆధారం చేసుకుని ముందుకు సాగాలి. ప్రజల కోసం రాజకీయంలోకి దిగిన పార్టీలు కావచ్చు..నేతలు కావచ్చు...అందుకు దీటుగా ప్రచారాస్త్రాలను సంధించా ల్సిందే.. అందుకు వారి వాదనల ను బలంగా ప్రజలకు చేరవేయాల్సిందే. కొత్తగా నినాదాలు సిద్ధం చేసుకోవాల్సిందే.. అయితే ఇదే క్రమంలో మనం చేసిన మంచిని ఒకటికి పదిసార్లు పదేపదే ప్రజల చెంతకు చేర్చాలి. అభివృద్ధి పనులను ప్రజల్లో చర్చ జరిగేలా చేయాలి. గత ఐదేళ్లలో ఏ పనికి ఎంత మొత్తం కేటాయించామో చర్చ జరిగేలా చేయాలి. ఎన్ని మంచిపనులు చేశామో లెక్కలతో సహా చెప్పగల గాలి. అలాగే అవినీతికి ఎంతగా దూరం ఉన్నామో కూడా ముఖ్యం. అలాగే అభివృద్ధి కళ్లకు కనపడుతుందా అన్నది కూడా ముఖ్యమే. అందుకే రాజకీయాల్లో విలువలకు తావులేకుండా పోతోంది. రాజకీయాల్లో విలువలు పతనం అయ్యాయి. అధికారమే పరమావధిగా అన్ని పార్టీలు భ్రమిస్తున్నాయి. తామే మంచి చేశామని, చేస్తామని చెప్పకుంటూ పబ్బం గడుపుతున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అధికార పార్టీలోకి పలుఉవరు చేరికలు ఇప్పటికే మొదలయ్యాయి. ఇంకా కొనసాగుతాయి. బిఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్‌లో చేరిన పదిమంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు కోసం బిఆర్ఎస్ అలుపెరుగని పోరాటం చేస్తోంది. ఉప ఎన్నికలు వస్తాయని కూడా హెచ్చరికలు చేస్తోంది. ఈ విషయంలో గతంలో ఉన్న చట్టాలే ఇప్పుడూ ఉన్నాయని, ఆనాడు లేని ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయని సిఎం రేంవత్ రెడ్డి పలు సందర్భాల్లో వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ వేదికగా కూడా ఇవే వ్యాఖ్యలు చేశారు. అయితే కోర్టు తీర్పులకు, లేదా హెచ్చరికలకు స్పీకర్ లోబడి ఉండాలా అన్న చర్చ సాగుతోంది. స్పీకర్ కూడా చట్టపరమైన అధికారంలో ఉన్నవారే. అసెంబ్లీకి సంబంధించి ఆయన నిర్ణయాలకే ప్రాధాన్యం ఉన్నాయి. మని సుప్రీం తీర్పు ఎలా ఉన్నా, అధికారపక్షం మాత్రం ధీమాగా ఉంది. ఇకపోతే ఎపిలో వైకాపా నుంచి అనేకమంది జారుకున్నారు. అధికార టిడిపిలో చేరారు. అక్కడో వెసలుబాటు ఉంది. టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు మూడూ కూటమిగా అధికారంలో ఉండడంతో మూడు పార్టీల్లోనూ చేరుతున్నారు. తమకు అనుకూలంగా ఉన్న పార్టీలో చేరిపోతున్నారు. దీంతో ఏ పార్టీకి వచ్చిన నష్టం లేదు. ఎందుకంటే రాజకీయాలు ఎప్పుడూ అధికారం చుట్టే తిరుగుతాయి. అధికారం ఉన్న పార్టీకే ఆకర్శణ ఎక్కువ. సిద్ధాంత నిబద్ధతలకు ఇక్కడ తావు లేదు. అందుకే ఏ పార్టీలో గెలిచామన్న దానికి నేతలు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. అధికారంలో ఉన్న పార్టీలో ఉన్నామా లేమా అని లెక్కలు వేసుకుంటున్నారు. రాజకీయాల్లో నేర్చుకున్న సిద్ధాంతం ఇది. ఈ సిద్ధాంతాన్నే ఇప్పుడు కాంగ్రెస్ అనుసరిస్తోంది. ఎపిలో కూటమి నేతలు అనుసరిస్తున్నా గతంలో కాంగ్రెస్, సిపిఐ, టిడిపి ఎమ్మెల్యేలను నిస్సిగ్గుగా టిఆర్ఎస్‌లో చేర్చుకుని తెలంగాణ పునరేకీకరణ అంటూ ప్రచారం చేశారు. ఈ సూత్రాలే ఇప్పుడు పునరావృతం అవుతుంటే బిఆర్ఎస్ భుజాలు తుడుముకుంటోంది. సిగ్గు సిగ్గు అంటూ శివాలు వేస్తోంది. కెటిఆర్ లాంటి వారు రాజకీయ బేహారులు అంటూ విమర్శలు చేస్తున్నారు.కానీ ప్రచారంలోనే అభివృద్ధిని చూపి అవినీతికి,అక్రమాలకు, అధికార దుర్విని యోగానికి పాల్పడ్డ విషయాలను బిఆర్ఎస్ నేతలు కనపడకుండా చేశామని అనుకున్నారు. అయితే ప్రజలకు ఇదంతా తెలిసిపోయింది. అందుకే బిఆర్ఎస్, వైకాపా నేతల అవినీతిని, అహంకారాన్ని భరించలేక పోయారు. అధికార మార్పుతో రెండు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. దీనిని జీరి÷-ణించుకుని మంచి సంప్రదాయం పాటించి మళ్లీ ప్రజల్లో పేరు తెచ్చుకుని సాగాల్సి ఉంటుంది. సామాజిక మాధ్యమాలు బలంగా ఉన్న ఈకాలంలో ప్రతి చిన్న అవినీతి, అక్రమం క్షణాల్లో ప్రజలకు చేరిపోతోంది. ప్రజల అభిప్రాయాలను తీసుకుని చేసిన మంచిని ప్రజల ముందుంచడంతో పాటు అవినీతి మట్టి అంటుకోకుండా పాలన చేయాల్సి నేతలు , అధికారం దక్కగానే అవినీతి బురదలో కూరుకుపోతున్నారు. అక్రమాలకు పాల్పడ్డారు. అవినీతిని సొంతం చేసుకున్నారు. అంతకు మించి ప్రజలతో మనకేమి సంబంధం అన్న రీతిలో వారిని దూరం పెట్టారు. ఒక సిఎం ప్రజలను కలవాల్సిన పనిలేదని అహంకారం ప్రదర్శించారు. అందుకే ప్రజలు తీర్పునిచ్చారు. వారివెంట ఉన్న బలగం అంతా మెల్లగా జారుకోవడం అన్నది కూడా సహజ పరిణామం. ఇది ఏ రాజకీయ పార్టీకైనా వర్తిస్తుంది. సచ్చీలతతో మళ్లీ ప్రజల ముందుకు వెళ్లాలి. తమ సిద్ధాంతాలను మార్చుకోవాలి. ప్రజల కోసం పోరాటాలు చేయాలి. కానీ జగన్ అదేపనిగా విమర్శలకే పరిమితం అయ్యారు. ఐదేళ్లలో పోలవరం ముందుకు కదదలేదు. అమరావతిని పక్కన పెట్టాడు. అనేకరకమైన లిక్కర్ బ్రాండ్లతో అవినీతికి తెరలేపారు. ఇవన్నీ ప్రజల ముందున్న సజీవ సాక్ష్యాలు. అందుకే అధికారం పోవడంతో రాజరికాన్ని భరించడం, తట్టుకోవడం సాధ్యం కాదు కనక ఒక్కొక్కరే జారుకుంటున్నారు. పోరాటాలతో మళ్లీ రాటుదేలితేనే ప్రజలు వెంటనడుస్తారు.



## మరోమారు ప్రధాని మోడీ విదేశీ పర్యటన

**● వచ్చే నెలలో థాయిలాండ్, శ్రీలంక షెడ్యూల్**

**న్యూఢిల్లీ,మార్చి28:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వచ్చేనెల ఏప్రిల్లో విదేశీ పర్యటనకు థాయ్‌లాండ్, శ్రీలంక దేశాలకు వెళ్లనున్నారు. ఏప్రిల్ 3-4 తేదీల్లో థారులాండ్ ఆతిథ్యం ఇస్తున్న ఆరవ బిఐఎంఎస్‌టిఇసి (శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనగడానికి బ్యాంకాక్‌లో పర్యటించనున్నట్లు- భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారం వెల్లడించింది. అనంతరం మోడీ ఏప్రిల్ 4-6 వరకు శ్రీలంకలో పర్యటించనున్నారు. మూడురోజుల పర్యటనలో భాగంగా ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై కొలంబోలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకతో మోడీ చర్చలు జరపున్నట్లు- భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ రెండు దేశాల పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైనట్లు- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది.థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రఆహ్వానం మేరకు ఆ దేశ పర్యటనకు వెళ్లబోతున్నారు. ఈ సందర్భంగా పేటోంగ్టార్న్‌తో భేటీ కానున్నారు. ఏప్రిల్ 4వ తేదీన బ్యాంకాక్‌లో జరగనున్న 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్'కూటమి సమావేశంలో పాల్గొంటారు. వాణిజ్యం, పెట్టు-బడులు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలంపై దేశాధినేతలతో చర్చించనున్నారు. ఆ తర్వాత థాయ్‌లాండ్ పర్యటనను ముగించుకొని ప్రధాని ఏప్రిల్ 4న శ్రీలంక వెళతారు. ఏప్రిల్ 6వ తేదీ వరకూ ఆ దేశంలో పర్యటించనున్నారు. ఆ దేశాధ్యక్షుడు అనురకుమార దిసనాయకే గతేడాది భారత్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన ఆహ్వానం మేరకు మోదీ శ్రీలంక పర్యటనకు వెళ్లబోతున్నారు. మోదీ తన పర్యటనలో రెండు దేశాల మధ్య కుదిరిన పలు ఒప్పందాలపై చర్చించనున్నారు.

## మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

**● వచ్చే నెల 19 నుంచి అంటూ కథనాలు**

**న్యూఢిల్లీ,మార్చి28:**కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించినట్లు- ఆంగ్ల మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. ఏప్రిల్ 19 నుంచి రాహుల్ అగ్రరాజ్యంలో పర్యటిస్తారు. ఈసందర్భంగా ఆయన బ్రౌన్ యూనివర్శిటీని సందర్శిస్తారు. బోస్టన్‌లో ప్రవాస భారతీయులతోనూ ఆయన భేటీ అయ్యే అవకాశం ఉంది. అయితే, ఆయన యూఎస్‌లో ఎన్ని రోజులు పర్యటిస్తారనేది తెలియదు. అంతేకాక.. దీనిపై పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. గతేడాది సెప్టెంబరులో మూడ్రోజులు రాహుల్ యూఎస్‌లో పర్యటించారు. ఆ సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రిజర్వేషన్లు, భారత్‌లో మత స్వేచ్ఛ వంటి అంశాలపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ అన్నారు. అభివృద్ధిలో వారి భాగస్వామ్యం కూడా అంతంతమాత్రంగానే ఉంటుందని, దేశంలో అన్నివర్గాల వారికీ పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందన్నారు. ఇక, సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువుతీస్తున్నారని మండిపడింది. సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా.. భాజపా మద్దతున్న ఒక గ్రూప్ దిల్లీలోని సోనియాగాంధీ నివాసం వెలుపల నిరసనలు సైతం తెలియచేసింది.



## న్యాయవ్యవస్థకు తీరని కళంకాలు



న్యాయవ్యవస్థ లోని న్యాయమూర్తులంటే ధర్మరక్షకులు అన్న నమ్మకం ప్రజలకు ఉంటుంది. అయితే కొందరి న్యాయమూర్తుల తీరు వివాదాస్పదం కావడం న్యాయవ్యవస్థకే తీరని అప్రతిష్టలను తెచ్చిపెడుతుంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మ నివాసంలో జరిగిన అగ్నిప్రమాదంలో కరెన్సీ నోట్ల కట్టలు కాలి ఉన్నాయని వార్తలు రావడం పెద్ద దుమారం రేపుతోంది. సుప్రీం కోర్టు వెబ్‌సైట్‌లో కూడా ఈ వీడియో ఉండడం గమనార్హం. ఇదంతా అబద్ధమని, కొందరు పన్నిన కుట్ర అని సంబంధిత న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ సంజాయిషీ ఇస్తున్నారు. అయితే ఈ సంఘటనకు సంబంధించి కొన్ని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నెల 14 వ తేదీ అర్ధరాత్రిన వర్మ నివాసంలో అగ్నిప్రమాదం జరగ్గా కరెన్సీ కట్టలు కాలిపోవడం గురించి 21 వ తేదీ వరకు మీడియా బయటపెట్టే వరకు అధికారికంగా ఎందుకు వెల్లడించలేదో అర్థం కావడం లేదు. పోలీస్ విభాగం, అగ్నిమాపక అధికార యంత్రాంగం దీనిపై ఏం మాట్లాడడం లేదు.అసలు కరెన్సీ కట్టలు కాలిపోవడం గురించి చెప్పకుండా మరేదో కథనాలు వెల్లడిస్తున్నారు. ప్రాథమికంగా విచారణ చేపట్టిన ఢిల్లీ పోలీస్ కమిషనర్ సంజయ్ అరోరా మాత్రం జడ్జి ఇంటి ఆవరణలో సగం కాలిన నోట్లు, ఇతర శిథిలాలను తర్వాత రోజు తొలగిస్తున్న దృశ్యాలను ఆధారాలతో సహా చీఫ్ జస్టిస్ డికె ఉపాధ్యాయకు ఇచ్చిన నివేదికలో పేర్కొన్నారు. జస్టిస్ యశ్వంత్ వర్మపై అంతర్గత విచారణ నిర్వహిస్తున్నామని సుప్రీం కోర్టు మొదట చెప్పింది. తరువాత విధులకు దూరంగా ఆయన ఉంటారని పేర్కొంది. ఆ తరువాత అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేస్తున్నామని ప్రకటించింది. అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ దీనికి అభ్యంతరం లేవదీస్తోంది. జస్టిస్‌వర్మను తమ కోర్టుకు బదిలీ చేయరాదని ఆందోళన చేస్తోంది. వర్మ నివాసంలో లెక్కలేనన్ని కరెన్సీ నోట్లు బయటపడిన నేపథ్యంలో వర్మ గతంలో ఇచ్చిన తీర్పులన్నీ మరోసారి విచారించాలన్న వాదన ఎక్కువగా తెరమీదకు వస్తోంది. కరెన్సీ కట్టల ఉదంతంపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేసేలా ఢిల్లీ పోలీసులను ఆదేశించాలని సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది.హైకోర్టు, సుప్రీం కోర్టు న్యాయమూర్తులపై ఎలాంటి నేర విచారణ జరపకూడదన్న 1991 నాటి సుప్రీం కోర్టు తీర్పును సవాల్ చేస్తూ అడ్వకేట్ మాథ్యూస్ నెడుంపారా తదితరులు కేసు వేశారు. ఈ తీర్పు న్యాయవ్యవస్థ జవాబుదారీ తనాన్ని ప్రశ్నార్థకం చేస్తోందని వారు పిటిషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు న్యాయమూర్తులపై కేసు నమోదుకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ముందస్తు అనుమతి కావాలన్న నిబంధనను తొలగించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. జస్టిస్ వర్మ కరెన్సీ నోట్ల ఉదంతం పార్లమెంట్ ఉభయ సభల్లోనూ ప్రకంపనలు సృష్టించింది. ఈ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టుబట్టాయి. ప్రజాస్వామ్యంలో పారదర్శకతకు ప్రాధానం ఇచ్చే న్యాయవ్యవస్థలో ఇలాంటి అవినీతి ఆరోపణలు ముసురుకోవడం ప్రజలకు ఆందోళన కలిగిస్తోంది, సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల్లో 50 శాతం మంది అవినీతిపరులే అని సుప్రీం కోర్టు న్యాయమూర్తి మార్కండేయ కట్జూ గతంలో వ్యాఖ్యానించడం ఈ సందర్భంగా ప్రస్తావించవలసి ఉంది.అలహాబాద్ హైకోర్టులోని న్యాయమూర్తుల్లో అవినీతికి పాల్పడుతున్న వారి వివరాలను బయటపెట్టడానికి ఆయన చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. జస్టిస్‌వర్మ కూడా అలహాబాద్ హైకోర్టులో పనిచేసినప్పుడు ఒక ప్రయివేట్ సుగర్ మిల్లు యాజమాన్యంతో కుమ్మక్కయి ఒక ప్రయివేట్ బ్యాంకు రుణాల భాగోతంలో పాలు పంచుకున్నారని ఆరోపణలు 2018 లో వచ్చాయి. ఆనాడు అలహాబాద్ హైకోర్టు కూడా జస్టిస్ వర్మపై విచారణకు పూనుకుంది. ఈ కారణం వల్లనేమో జస్టిస్ వర్మ భాగోతం తెలిసిన అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్‌వర్మను తమ వద్దకు బదిలీ చేయరాదన్న డిమాండ్‌తో ఆందోళన సాగిస్తున్నారు. ఈ సంఘటన తనను ఎంతగానో బాధపెట్టిందని ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్, జగ్‌దీప్ ధన్‌ఖడ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అంశంపై చర్చించడానికి పార్టీల ఫ్లోర్‌లీడర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొలీజియమ్ వ్యవస్థ లోని లోపాలను తీర్చిదిద్దడానికి జాతీయ న్యాయనియామకాల కమిషన్ (ఎన్‌జెఎసి) చట్టాన్ని తిరిగి అమలు లోకి తీసుకురావలసిన అవసరాన్నిప్రస్తావించారు.కార్య నిర్వాహక , న్యాయవ్యవస్థ, శాసనసభలు ఒకదానికొకటి వ్యతిరేకంగా పోటీ పడుతున్నట్టు భావించరాదని సూచించారు. న్యాయమూర్తుల నియామక ప్రక్రియలో కార్యనిర్వాహక వర్గానికి ఎక్కువ ప్రాధాన్యత కల్పించే ఈ చట్టాన్నిపార్లమెంట్ ఉభయ సభలూ 2014 లో దాదాపు ఏకగ్రీవంగా ఆమోదించినా 2015లో సుప్రీం కోర్టు కొట్టివేసింది. న్యాయమూర్తుల నియామకంలో బంధుప్రీతి, పక్షపాతం వంటి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నందున ఎన్‌జెఎసి చట్టాన్ని ఇప్పుడు తెరపైకి తీసుకువస్తున్నారు. 2018 నుంచి గత ఏడేళ్లలో వివిధ హైకోర్టుల్లో నియామకమైన జడ్జీల్లో 78 శాతం ఉన్నత కులాలకు చెందినవారేనని గత వారం పార్లమెంట్ ఒక ప్రశ్నకు సమాధానం చెప్పడం గమనార్హం. న్యాయ వ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తి, ప్రతిష్ఠ దెబ్బతినడానికి కొందరు న్యాయమూర్తుల తీరుతెన్నులే కారణమవుతోంది. పదవీ విరమణ తరువాత న్యాయమూర్తులు మరే పదవిని ఆశించరాదని 1958 లోనే లా కమిషన్ సూచించినప్పటికీ ఆ సూచనలు బేఖాతరు అవుతున్నాయి. జస్టిస్ రంజన్ గగోయ్ తన పదవీ విరమణ కాగానే రాజ్యసభ పదవి వరించింది. అలాగే జస్టిస్ అబ్దుల్ నజీర్ పదవీ విరమణ కాగానే గవర్నర్ అయ్యారు. ఇలాంటి సంఘటనలు జరుగుతుంటే న్యాయ వ్యవస్థపై ప్రజల్లో , న్యాయార్థుల్లో ఎంతవరకు పారదర్శకత, నమ్మకం, గౌరవం కలుగుతుందో ఆలోచించాల్సిందే !